**అశరీరి మాసము** **01.09.2016**

## అశరీరి స్థితి - 1

**1. స్వమానము** – నేను స్వరాజ్య అధికారిని.

– "పిల్లలందరూ స్వరాజ్య అధికారులుగా ఉండాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు. అప్పుడప్పుడూ కాదు, ఎందుకంటే మనసు-బుద్ధి-సంస్కారాలు నావి, నా వాటిపై నాకు సదా అధికారం ఉంటుంది. ఈ విధంగా మనసు-బుద్ధి-సంస్కారాలపై పూర్తి అధికారులుగా ఉండటాన్ని స్వరాజ్య అధికారులు అని అంటారు. మీరు ఏ ఆర్డర్ చేస్తే అది చెయ్యడానికే ఇవి నిమిత్తమై ఉన్నాయి. కానీ ఇందుకోసం నడుస్తూ తిరుగుతూ కార్యం చేస్తూ **యజమానిని** అన్న నషా ఉండాలి." – **శివభగవానువాచ**

**2. యోగాభ్యాసం** – స్వరాజ్య అధికారి స్థితిని తయారు చేసుకోవడానికి బ్రహ్మాబాబా చేసిన విశేషమైన రెండు అభ్యాసాలను మనమూ చేద్దాము –

1. నేను ఆత్మను, వీరందరూ కూడా ఆత్మలే అన్న సత్యాన్ని బాబా తమలో పూర్తిలో నింపుకున్నారు. యశోద కూడా ఆత్మ, నారాయణ కూడా ఆత్మ, రాధిక కూడా ఆత్మ... ఆత్మ, ఆత్మ, ఆత్మ అన్న పాటనే పాడుతూ ఇదే స్మృతిలో ఉండేవారు...
2. బాబా రోజూ రాత్రి పడుకునే ముందు తమ సూక్ష్మ మరియు స్థూల కర్మేంద్రియాల దర్బారును ఏర్పాటు చేసేవారు. ఒక్కొక్క కర్మేంద్రియాన్ని దాని సమాచారాన్ని అడిగేవారు. విశేషంగా మనసు అను తమ మంత్రితో మాట్లాడేవారు. ఆ మనసు ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదు అని నిర్దేశించేవారు. స్వరాజ్య అధికారి స్థితిని తయారు చేసుకోవడానికి మనమూ రోజూ మన దర్బారును ఏర్పాటు చేసుకుందాము.

**3. ధారణ - అటెన్షన్**

– "మనసు మీ ఆర్డర్‌లో నడవాలి కానీ మనసు చెప్పినట్లుగా మీరు నడుచుకోవడం కాదు. జ్ఞానాన్ని మననం చేయాలనుకుంటారు కానీ వ్యర్థ విషయాలు వచ్చేస్తాయి. అప్పుడు ఏమవుతుంది? మనసు యజమాని అయినట్లా లేక మీరు యజమాని అయినట్లా? మరి అందరూ ఈ హోమ్‌వర్కును అర్థం చేసుకున్నారా? మన్‌జీత్‌గా అవ్వాలి. మీరు ఏది ఆర్డర్ చేస్తే అది చేస్తుంది, తప్పకుండా ఒప్పుకుంటుంది. కేవలం **అటెన్షన్** ఇవ్వవలసి ఉంటుంది." – **బాప్‌దాదా**

**4. చింతన - మన్‌జీత్ జగత్‌జీత్‌గా ఎలా అవ్వాలి?**

– మన్‌జీత్‌గా అవ్వడం ఎందుకు అవసరము?
– మన్‌జీత్‌గా ఎలా అవ్వాలి?
– మన్‌జీత్‌గా అయ్యినవారే జగత్‌జీత్‌గా అవ్వగలరు, ఎందుకని?

**5. కర్మయోగుల కొరకు** – ప్రియమైన కర్మయోగులారా! వర్తమాన సమయంలో ఈ ప్రపంచానికి యజమాని అయిన భగవంతుడు ప్రపంచాన్ని స్వర్గంలా చేస్తున్నారు. వారి ఈ స్వర్గాన్ని సంభాళించగల యోగ్య ఆత్మలను వారు వెతుకుతున్నారు. ఎవరైతే స్వయాన్ని జయించారో, ఎవరైతే జితేంద్రునిగా అయ్యారో, ఎవరైతే మన్‌జీత్‌గా అయ్యారో వారే ఆ స్వర్గాన్ని సంభాళించగలరు. స్వర్గంలోకైతే బ్రహ్మావత్సలైన మనమందరమూ వెళ్తాము కానీ ఎవరైతే వర్తమానంలో స్వరాజ్య అధికారులుగా అవుతారో వారే రాజ్యభాగ్యపు సుఖాన్ని పొందగలరు. కావున **ఇప్పుడు మన్‌జీత్ జగత్‌జీత్ అన్న స్మృతిలో ఉండాలి.**